

18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





ఆదివారం 6 ఏప్రిల్ 2025 పేజీలు 9


## రూ. 110 కోట్లతో నియోజకవర్గంలో

# అభివృద్ధి పనులు

● కాంగ్రెస్‌ను వెన్నుపోటు పొడిచి వెళ్లిన సుధీర్ రెడ్డి.. మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తానంటూ సిగ్గు లేకుండా చెప్పుకుంటున్నాడు ● ఎల్బీనగర్‌కు గత పదేళ్లలో రాని నిధులు.. 15 నెలలలో వస్తున్నాయి ● ఎల్లుండి జిల్లా మంత్రి శ్రీధర్ బాబు పర్యటన విజయవంతం చేయాలని కార్యకర్తలు సూచించిన మధుయాష్కిగౌడ్



హయత్ నగర్, మేజర్ న్యూస్: ఎల్బీనగర్ నియోజకవర్గంలో రూ. 110 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని మధుయాష్కీ ఆధ్వర్యంలో శనివారం హయత్ నగర్ టి నగర్ కాలనీలోని ఆయన నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కీ మాట్లాడుతూ ఎల్బీనగర్లో గత పది ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో జరగని అభివృద్ధి 15 నెలల కాంగ్రెస్ పాలనలో జరుగుతుందని వివరించారు. దేశంలోనే ఎక్కడా లేనివిధంగా అద్భుతమైన పథకాలను రేవంత్ రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిందని, కానీ ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లడంలో కొంత వైఫల్యం జరుగుతుందని పేర్కొన్నారు. కార్యకర్తలు ఈ విషయాలను గమనించి ప్రజలకు వివరించాలని పేర్కొన్నారు. నియోజకవర్గంలోనూ జరుగుతున్న అభివృద్ధి పనులను.. ప్రజలకు వివరించాలని సూచించారు. అభివృద్ధి పనుల శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలకు మంత్రిగారు విచ్చేస్తున్నందున కార్యకర్తలు ఘన స్వాగతం పలికి విజయవంతం చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నిధులు మంజూరు అవుతుంటే

మిగతా 2లో

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకల సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్, పార్లమెంట్ సభ్యులు మల్లు రవిలతో కలసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అంతకు ముందు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్, మాజీ రాజ్య సభ సభ్యులు హనుమంత రావు, కార్పొరేషన్ల చైర్మన్, వివిధ శాఖల ఉన్నతాధికారులు, వివిధ కుల సంఘాలు, నాయకులు తదితరులుపాల్గొన్నారు.






# శిల్పారామంలో అలరించిన రామ కీర్తనలు



కోండాపూర్, మేజర్‌న్యూస్ : శ్రీరామ నవమి సందర్భంగా మాదాపూర్ శిల్పారామంలో నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శనివారం అభినయ వాణి నృత్యనికేతన్ నాట్య గురువు బాలాత్రిపురసుందరి శిష్య బృందం భజ రామం శ్రీ రామచంద్రమూర్తి పై వివిధ వాగేయకారులు రచించిన రామ కీర్తనలను సమర్పించారు. రామాయణ శబ్దం, తక్కువేమి మనకు నగుమోము, మా రామచందనికి, శ్రీ రామ జయ రామ, కోదండ రాముడవై, కొలువైఉన్నడే అంశాలకు

మిగతా 2లో

# రూ. 110 కోట్లతో నియోజకవర్గంలో అభివృద్ధి పనులు

**మొదటి పేజీ తరువాయి :**అక్కసుతో ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నాడని విమర్శించారు. దొంగ చాటున వెళ్లి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు. అంతేకాకుండా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా ఇన్చార్జి మంత్రి పేరు లేకుండా శిలాఫలకాలు ఏర్పాటు చేస్తున్నారని, వాటిని తొలగించాల్సిందేనని కార్యకర్తలకు సూచించారు. మొన్న హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ ని అవమానకరంగా మాట్లాడి కాపాడాలంటూ అసెంబ్లీలో సీఎం , మంత్రుల చుట్టూ తిరిగాడని విమర్శించారు. అంతేకాకుండా కాంగ్రెస్ లోకి వస్తే నన్ను అడ్డుకునే వారెవరు లేరు అంటూ సిగ్గు లేకుండా సుధీర్ రెడ్డి చెప్పుకుంటూ తిరుగుతున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్త కష్టపడి గెలిపిస్తే మోసం చేసి బిఆర్ఎస్ లోకి వెళ్లిన సుధీర్ రెడ్డి సిగ్గు లేకుండా మళ్లీ కాంగ్రెస్ లోకి వస్తానంటూ చెబుతున్నాడని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన కార్యకర్తలను గుర్తించి పదవులు ఇచ్చినప్పుడే పార్టీని నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు తాను కృాఎషి చేస్తూ , కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉండి పనిచేస్తాన ని పేర్కొన్నారు. ఏ సమస్య వచ్చినా తనకు నేరుగా ఫోన్ చేయాలని సూచించారు. పదేళ్లుగా బీఆర్ఎస్ నేతలతో అంటగాగిన అధికారులు.. ఇంకా వారి అక్రమాలకు మద్దతు తెలువుతున్నారని, అలాంటి వారిపై తప్పక చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అంతేకాకుండా రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పిలువుమేరకు జై బావు , జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని, నియోజకవర్గంలోని ఈ విషయంపై కార్యక్రమాలను నిర్వహిద్దామని పేర్కొన్నారు. రోడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ మల్రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ నేతలు ముద్దగొని రామ్మోహన్ గౌడ్, కార్పొరేటర్లు ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి, రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు బుడ్డ సత్యనారాయణ, చెన్నగొని రవీందర్ గౌడ్, కుట్ల నరసింహ యాదవ్, శ్రీపాల్ రెడ్డి, వేణుగోపాల్ యాదవ్, లింగాల కిషోర్ గౌడ్, మంజులారెడ్డి, శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, జైపాల్ రెడ్డి, నేలపాటి రామారావు, గణేష్ నాయక్ , మహిళా కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షురాలు కళ్లెం సుజాత రెడ్డి, రజిని రావు, వసంత, రాజేశ్వరి , అనసూయ, అమరావతి, కవిత తదితరులు పాల్గొన్నారు.

# జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తి : ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు





కూకట్ పల్లి మేజర్ న్యూస్, కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని కూకట్ పల్లి నియోజకవర్గం శాసనసభ్యులు మాధవరం కృాఎష్ణారావు అన్నారు. శనివారం డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నియోజకవర్గంలోని బాలానగర్ నర్సాపూర్ క్రాస్ రోడ్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్లు ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, ముద్దం నరసింహ యాదవ్, మందాడి శ్రీనివాస్ రావు, నియోజక వర్గం నాయకులు, మహిళలు నాయకులు దళిత సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. మూసాపేట్ లో.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నియోజకవర్గంలోని మూసాపేట్ గూడ్స్ రోడ్ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమములో మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్ , పగడాల బాబురావు, అంబటి శ్రీను, ప్రభాకర్ గౌడ్, రవీందర్, రాజు , రమేష్, సుందర్, వీర చారీ యాదయ్య సుధాకర్, హరిత, శాంత తదితరులు పాల్గొన్నారుకూకట్ పల్లిలో.. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృాఎష్ణారావు నియోజకవర్గంలోని కూకట్ పల్లి ప్రకాష్ నగర్ లో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమములో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, సంతోష్, ప్రభాకర్, బొట్టు విష్ణు, ప్రవీణ్, యాదగిరి, సురేష్ బాబు, మల్లేష్ , కుమార్ పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతిని ఘనంగా నిర్వహించిన యూనియన్



బంజారాహిల్స్, మేజర్న్యూస్ : స్వాతంత్ర సమరయోధుడు, భారతదేశవు తొలి దళిత ఉప ప్రధానిగా గుర్తింపు పొందిన డా. బాబు జగ్జీవన్ రామ్ గారి 118వ జయంతిని పురస్కరించుకొని, పంజాగుట్ట నిమ్స్ హాస్పటల్ వద్ద తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ () ఆధ్వర్యంలో ఘనంగా జయంతి ఉత్సవాలు నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమాన్ని గౌరవ అధ్యక్షులు మరియు పార్టీ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ కొండ్రపల్లి శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మస్కు యాదగిరి, కాజా భాయ్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకుడు మునిరాతి రామకృాఎష్ణ, శ్రీనగర్ కాలనీ సమన్వయకర్త పురుషోత్తం మాదిగ, వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు మారేపల్లి వెంకటేష్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా డా. బాబూగారి సేవలను స్మరించుకొని, ఆయన ఆదర్శాలను యువతలో వ్యాప్తి చేయాలని పలువురు నాయకులు పిలువునిచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి : ఎమ్మెల్యే ఎంఆర్ఆర్

మల్కాజిగిరి : బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృాఎషి చేయాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరిం చుకొని మౌలాలి చౌరస్తా, గౌతంనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్ లో నిర్వ హించిన జయంతి కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై, స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, బీఆర్ఎస్ నాయకులతో కలిసి జగ్జీవన్ రామ్, అంబేద్క ర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..బాబు జగ్జీ వన్ రామ్ చేసిన సేవలు ఎన్నటికీ మరువ లేనివని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మేకల రాముయాదవ్ ,రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మౌలాలి డివిజ న్ నాయకులు భాగ్యనంద్ రావు మహ్మద్ ఉస్మాన్, అమీనుద్దీన్, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్,వంశీ ముదిరాజ్, గౌలీకర్ దినేష్, బాలస్వామి, దుర్గేష్,సాబేర్, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన కార్పొరేటర్ సామల హేమ




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన సీతాఫలమండి అంబేడ్కర్ విగ్రహం వద్ద కార్పొరేటర్ సామల హేమ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ బాబుజీ అని ముద్దుగా పిలువబడే బాబు జగ్జీవన్ రామ్ జీవితం, సందేశాలు తరతరాలకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చంద్రశేఖర్, విద్యా సాగర్, ప్రసాద్, చలపతి, భాస్కర్, కరాటే రాజు, సుందర్, శైలేందర్, లలిత, లక్ష్మి మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

## అమరావతి విద్యాసంస్థల్లో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జన్మదిన వేడుకలు




సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా అమరావతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సదర్భంగా ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులు రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

# శిల్పారామంలో అలరించిన రామ కీర్తనలు



**మొదటి పేజీ తరువాయి :**సంయుక్త, శశికళ, దీక్షితులు, నేత్ర, ప్రియా హాసిని, అంబికా, చరణ్, అనన్య, సంజన, ఇషితా , ఐశ్వర్య, మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు. నట్టువాంగం బాల త్రిపురసుందరి, గాత్రం శాస్త్రి , మ్రిదంగం రాజగోపాలాచారి, వయోలిన్ శివ కృాఎష్ణ స్వరూప్, వేణువు మురళి, ప్రదర్శించారు.

# తెలంగాణలో మరో 3 కొత్త సెంటర్స్‌ను ఏర్పాటు చేయనున్న వేదాంతు

**● వేదాంతు ఇఎపి సెట్ క్రాష్ కోర్సుకు 5రెట్లు డిమాండ్ ● 600 నుండి 3000కు పెరిగిన విద్యార్థుల సామర్థ్యం**




హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలోని ప్రముఖ విద్యా వేదిక అయిన వేదాంతు తెలంగాణలో తన ఉనికిని బలంగా చాటుకుంటుంది. రోజురోజుకి వేదాంతుకి విద్యార్థుల నుంచి స్పందన ఎక్కువ అవడంతో.. తెలంగాణలో మరో మూడు సెంటర్స్‌ను ఏర్పాటు చేసింది. మాధాపూర్, వరంగల్, ఆదిలాబాద్‌లో సెంటర్స్‌ను ఏర్పాటు చేసింది. దీంతో రాష్ట్రంలో మొత్తం వేదాంతు అభ్యాస కేంద్రాల సంఖ్య ఆరుకు చేరుకుంది, నిజాంపేట, దిల్‌సుఖ్‌నగర్, డాక్టర్ ఎ.ఎస్.రావు నగర్లలో ఉన్న మూడు కేంద్రాలకు ఇప్పుడు ఇవి అదనంగా చేరాయి. ఈ విస్తరణతో, తెలంగాణ అంతటా విద్యార్థులను శక్తివంతం చేయాలనే తన లక్ష్యాన్ని వేదాంతు మరింత బలోపేతం చేసినట్లు అయ్యింది. నాణ్యమైన విద్య కోసం పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడం కోసమే కొత్త సెంటర్లు గతేడాది వరకు, వేదాంతు యొక్క ఇఎపి సెట్ ఆఫ్‌లైన్ క్రాష్ కోర్సులో 600 మంది వరకు విద్యార్థులు ఉండేవారు. అయితే, అధిక డిమాండ్ కారణంగా, ఈ ఏడాది ఆ సామర్థ్యాన్ని 3,000 మంది విద్యార్థులకు పెంచారు. వేదాంతు యొక్క నిపుణులైన అధ్యాపకులు, నిరూపితమైన బోధనా పద్ధతులపై విద్యార్థులు, తల్లిదండ్రులకు ఉన్న నమ్మకం రోజురోజుకి పెరగడంతో సీట్ల సంఖ్య పెంచారు. దీని ద్వారా వేదాంతు యొక్క క్రాష్ కోర్సులో చేరేందుకు ఆసక్తిగల విద్యార్థులు ముందుగానే నమోదు చేసుకోవాల్సిన ఆవశ్యకతను హైలైట్ చేస్తుంది.హోమ్ కమింగ్ ఇన్ స్పిరేషన్ కొత్త సెంటర్స్ ప్రారంభోత్సవం సందర్భంగా వేదాంతు సీఈఓ, సహ వ్యవస్థాపకుడు వంశీ కృష్ణ మరోసారి తెలుగు ప్రాంతానికి తిరిగి వచ్చినట్లు అయ్యింది. ఆంధ్రప్రదేశ్ తరగతి గదుల నుండి ఐఐటీ బాంబే వరకు సాగిన వంశీ ప్రయాణం, ఆ తర్వాత వేదాంతుని స్థాపించడం చాలామంది విద్యార్థులకు ప్రేరణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన తన ఉత్సాహవంతమైన ప్రయాణాన్ని అందరితో పంచుకున్నారు. అదే సమయంలో విద్య యొక్క గొప్పతనాన్ని చాటిచెప్పారు. ఏ సమయంలో అయినా నేర్చుకోవాలని అనుకోవడం గొప్ప ప్రేరణను ఇస్తుంది. ఒకప్పుడు నేను కూడా అలాగే నేర్చుకున్నాను. పెద్ద కలలు కన్నాను, సరైన మార్గదర్శకత్వం జీవితాన్ని ఎలా మారుస్తుందో నాకు ప్రత్యక్షంగా తెలుసు. వేదాంతులో, ప్రతి విద్యార్థి తన నిజమైన సామర్థ్యాన్ని కనుగొనేలా ప్రేరేపించడం, తద్వారా పెద్ద ఎత్తున ప్రభావాన్ని సృష్టించడం మా ప్రత్యేకత. ప్రతి విద్యార్థి, వారు ఎక్కడ ఉన్నా, ఉత్తమ ఉపాధ్యాయులను పొందే అవకాశం మరియు వారి కలలను సాధించే అవకాశం ఉండేలా మేము అన్ని అవకాశాలను సృష్టించాం అని అన్నారు వేదాంతు సీఈఓ సహ వ్యవస్థాపకుడు వంశీ కృష్ణ. తెలంగాణలోని నిరుపేద విద్యార్థుల కలలు, ఆకాంక్షలను నెరవేర్చడానికి, వేదాంతు, వంశీకృష్ణ రూ. 5 కోట్ల వరకు విలువైన స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు.భారతదేశంలోని అత్యుత్తమ విద్యావేత్తలతో నిమగ్నమవ్వడంవేదాంతు హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో 750 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. వారంతా భారతదేశంలోని అత్యంత ప్రసిద్ధ విద్యావేత్తలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వేదాంతు యొక్క అగ్రశ్రేణి యూట్యూబ్ టీచర్, ప్రఖ్యాత స్టేట్ బోర్డ్ 8-9-10 అధ్యాపకులు రమా మేడం, కిరణ్ సర్ పాల్గొన్నారు. వేదాంతు ఈవెంట్ యొక్క హైలెట్స్: భారతదేశంలోని ఉత్తమ ఉపాధ్యాయులను కలవడం విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయులతో నిమగ్నమై ఉంటారు. ప్రత్యేకమైన కెరీర్ ఎగ్జామ్ ఇన్ సైట్స్ హాజరైనవారు జెఇఇ, నీట్ రాష్ట్ర బోర్డు అసెస్మెంట్లపై నిపుణుల మార్గదర్శకత్వం పొందుతారు. స్ఫూర్తిదాయకమైన విజయగాథలు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించడానికి వారి లక్ష్యాల వైపు పనిచేయడానికి వంశీ తన ప్రయాణాన్ని అందరితో పంచుకున్నారు. లైవ్ లెర్నింగ్ డెమోన్ స్ట్రేషన్స్ తల్లిదండ్రులు, విద్యార్థులు వేదాంతు యొక్క వినూత్న బోధనా పద్ధతులను ప్రత్యక్షంగా చూశారు. సీట్లు చాలా ఫాస్ట్‌గా అయిపోతున్నాయి.. త్వరపడండి, రాబోయే కోర్సుల కోసం ఇప్పుడు రిజిస్ట్రర్ చేసుకోండి. ఇఎపి సెట్ ఆఫ్‌లైన్ క్రాష్ కోర్సుకు అద్భుతమైన స్పందన వచ్చింది. దీంతో వేదాంతు విద్యలో సరికొత్త ప్రమాణాలను నెలకొల్పుతూనే ఉంది. వేదాంతు తన పరిధిని విస్తరిస్తున్నందున, విద్యార్థుల సామర్థ్యాన్ని వెలికితీసే ట్రాక్ రికార్డ్‌తో భారతదేశంలోని అత్యుత్తమ విద్యావేత్తల నుండి ప్రయోజనం పొందడానికి రాబోయే కోర్సుల కోసం ముందుగానే నమోదు చేసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులను ప్రోత్సహిస్తుంది.

# ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని




హైదరాబాద్ : ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్ర దేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా దమ్ముమీదే, స్టార్ మీరే అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ )ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన , శక్తివంతమైన , అద్భుతమైన రుచి , పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో , బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం' తో వృద్ధి చెందాయని, తమ విస్తృఎత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్

## బాబా ఫసియుద్దీన్

ఎర్రగడ్డ..మేజర్ న్యూస్... ఆ నాటి స్వాతంత్ర సమర యోధులు, దేశ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేసిన మహనీయుల ఆశయ సాధన కోసం నేటీకి పాటు పడుతున్న పార్టీ కాంగ్రెస్ ఒక్కటే అని బోరబండ డివిజన్ కార్పొరేటర్, నగర మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసియుద్దీన్ గుర్తు చేశారు. భారత దేశ మాజీ ఉప ప్రధాని డా.బాబు జగ్జీవన్ రాం జయంతి రోజును పురస్కరించుకొని బోరబండ కూడలిలో జరిగిన ఉత్సవాల్లో జగ్జీవన్ రాం చిత్ర పటానికి బాబా ఫసియుద్దీన్ పూల మాలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బాబా మాట్లాడుతూ బడుగుబలహీన, మైనార్టీ వర్గాల సంక్షేమం కోసం సంస్కరణలు తీసుకరావడంలో జగ్జీవన్ రాం కృషి ఎంతో ఉందని గుర్తు చేశారు. సోనియా గాంధీ కుటుంబం తమ పదవులను సైతం త్యాగం చేస్తు ప్రజల సంక్షేమం, దేశ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేస్తుందన్న నిజాన్ని ఎవ్వరూ కాదనలేరని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేయాలని రాహుల్ గాంధీ చేస్తున్న



పోరాటం అలాగే తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్న ప్రజా పలననే దీనికి నిదర్శనం అని బాబా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు ఆనంద్, దేవేందర్, బాలరాజు గౌడ్, రాజి, లక్ష్మణ్ గౌడ్, కాసుల మహేష్ గౌడ్, యాదగిరి, శంకర్, మున్న, ఖలీం, అన్వర్, కృష్ణ , ఫేరోజ్, లక్ష్మీ నాయక్, మహేశ్వరి, వెంకటలక్ష్మి , వైజయంతి తదితరులు పాల్గొన్నారు.

# అవార్డు ప్రదానం



ప్రసన్న ఆరోహి ఆర్ట్స కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో కళారంగాలలో వివిధ రంగాలలో అభివృఎద్ధి చెందిన ప్రతిభావంతులకు అందజేసే అవార్డు ప్రతిభా పురస్కార్ ఎక్సలెన్సీ అవార్డ్ ను తమిళ్, తెలుగు హిందీ గాయని, సంఘ సేవకురాలు డా. ఎన్. ఇందిర కు ప్రధానం చేశారు.ఎలైడ్ ఆర్టిస్టు ఆడిటోరియం లో ఈ వేడుక జరిగింది., మాజీ మంత్రి డా.వేణుగోపాల చారి, స్పెషల్ పోలీస్ ఆఫీసర్ డా.ప్రేమారెడ్డి అతిధులుగా హాజరయ్యారు.ఈ కార్యక్రమం లో సంఘ సేవకులు డా. ఆలూరి విల్సన్ సంస్థ అధ్యక్షురాలు శ్రీమతి ప్రసన్న ఆరోహి అభినందనలు తెలిపారు. **: ముషీరాబాద్ మేజర్ న్యూస్**



ఎర్రగడ్డ... భారత మాజీ ఉప ప్రధాని డా. బాబు జగ్జీవన్ రాం జయంతిని పురస్కరించుకొని ఎర్రగడ్డ డివిజన్ బీఆర్‌ఎస్ పార్టీ నేతలు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఆ పార్టీ డివిజన్ అధ్యక్ష్యులు డి.సంజీవ ఆద్వర్యంలో ప్రేంనగర్ చౌరస్తాలో గల బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ప్రజల సంక్షేమం కోసం ఆయన చేసిన కృషి , దేశ పురోగతికి తీసుకవచ్చిన సంస్కరణలను సంజీవ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నేతలు నర్సింగ్ రావు, దాసి శ్రీకాంత్, బాలకృష్ణ , తరుణ్, రఘు, తుకారాం, చందు, విజయ్, రవి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ దళితుల అభ్యున్నతికి ఎనలేని కృషిచేశారు : కూన శ్రీశైలం గౌడ్

జీడిమెట్ల మేజర్ న్యూస్ : దేశానికి డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు నిరుపమానవని, దళితుల అభ్యున్నతికి జగ్జీవన్ రామ్ ఎనలేని కృఎషిచేశారని, ఆయన ఆశయ సాధన కోసం ప్రతిఒక్కరం కృఎషిచేద్దామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పేర్కొన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని సూరారం డాక్టర్ జగ్జీవన్ రామ్ భవన్ లో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ బాబుజీ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త, గొప్ప రాజకీయవేత్త అని కొనియాడారు. భారత అత్యున్నత ఉప ప్రధాని పదవిని అధిష్టించిన అణగారిన వర్గాల ఆశాజ్యోతి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జేమ్స్, ప్రేమ్ కుమార్, డి.రవీందర్, విజయ్ భాస్కర్, సిద్దయ్య, దేవయ్య, నర్సింలు, యాదగిరి, సత్యనారాయణ, దళిత సంఘాల ఐక్యవేదిక సభ్యులు, నాయకులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT
AT: HAYATHNAGAR
O.S.No. 226 of 2025

Between:
Smt. M. Vidyavathi & another .... Plaintiffs Nos.1 &2
And
K. Bhadra Reddy & others ... Defendants

To:
All Concerned ... Defendant Nos.2

Please take notice that the above named Plaintiffs Smt. Mula Vidyavathi & another has filed the above said suit for Declaration of Legal Heirs and Successors of Late MULA GOURESHA S/o. Late Mula Jagaiah, in respect of All that the piece and parcel of the open Plot bearing no.4, in survey no.168, 169, 170, 171, 173, 176/1, admeasuring 355 sq. yards, situated at Koheda Village & Grampanchayath, Erstwhile Hayathnagar Revenue Mandal, (now Abdullahpurmet Mandal), Hyd. East, R.R.District and bounded by: NORTH: Metal Road; SOUTH: 20' wide road; EAST: Plot No.5; WEST: 25' Road

That the above case is posted to 28/04/2025, before the above Hon'ble court and if anybody is having any claim over the relief claimed in the suit, they may appear on the above mentioned date, before the above mentioned court at 10:30 A.M, either in person or through counsel and in the absence of any such objection, the Hon'ble court shall proceed further, as per law. ( By Order of the Court)

Sd/- E.VENUGOPAL
K.B.N.RAO, B. SATISH RAJA
Advocates Flat No.402,
Madhavaram Elegance, Phase-IV,
C.B.I. Colony, Vanasthalipuram,
Hyderabad-70, Phone: 9848870359

# సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రామ్

**కుమార్ యాదవ్**



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : సమానత్వం కోసం పని చేసిన గొప్ప మానవతావాది జగ్జీవన్ రామ్ అని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలో డివిజన్ అధ్యక్షులు ఎత్తిరి రమేష్ అధ్యక్షతన దళిత నాయకులు ఏ సురేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి కార్యక్రమనికి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ బిజెపి రాష్ట్ర నాయకులు రవీందర్ రావ్, నరేందర్ రెడ్డి, కేశవరావులతో కలిసి హాజరై జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ జగ్జీవన్ రాం బీహార్ రాష్ట్రంలో జన్మించి చిన్ననాటి నుండే కుల వివక్షను ఎదుర్కొని సమానత్వం కోసం పనిచేసిన గొప్ప మానవతవాది అన్నారు. బలహీన వర్గాల ఆర్థిక వెనకబాటుపై అధ్యయనం చేసి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టడం జరిగిందన్నారు. అలాగే అతిపిన్న వయసులో కేంద్ర క్యాబినెట్లో మంత్రిగా వివిధ మంత్రిత్వ శాఖలలొ సుదీర్ఘకాలం పని చేసి దేశానికి సేవలందించి న నాయకుడు బాబు జగ్జీవన్ రాం అని అన్నారు. అలాగె రాజ్యాంగ పరిషత్ సభ్యుడుగా కూడా ఉన్నారు అన్నారు. ఇలాంటి మహానాయకుని ఆదర్శంగా తీసుకొని అతని ఆశయాలను కొనసాగించాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నది అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రామరాజు, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, మనుభూషన్, రాజు, ఆంజనేయులు, జ్యోతి, వెంకటస్వామి రెడ్డి, చాంద్ పాషా,రాయల్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# సోలార్‌తో.. విద్యుత్ ఛార్జిలు ఆదా : శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్






శేరిలింగంపల్లి,మేజర్ న్యూస్ : సోలార్ ద్వారా సౌర శక్తిని వినియోగిస్తే భూమిపై కర్బన ఉద్గారాలు తగ్గుతాయని, దానివల్ల పర్యావరణానికి మేలు జరుగుతుందని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ లోగల ధూబే కాలనీ బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ లో 8 లక్షల 40 వేల రూపాయలతో నూతనంగా ఏర్పాటు చేసిన 14 కే వి రూఫ్ టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ను కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం మాట్లాడుతూ సహజ వనరులను ఉపయోగించుకోవడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. తగ్గిపోతున్న వనరుల తరుణంలో సహజ సిద్ధమైన సౌర శక్తిని వాడుకుని సద్వినియోగం చేసుకుంటూ భావితరాలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు 14 కిలోవాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ను ఏర్పాటు చేసిన బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ వారిని కార్పొరేటర్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ గౌరవ అధ్యక్షులు వీరేశం గౌడ్, మాజీ కౌన్సిలర్ సోమదాస్, కొయ్యాడ లక్ష్మణ్ యాదవ్, గోపాల్ యాదవ్, సురేష్, బాలాజీ నెస్ట్ అపార్ట్మెంట్ అసోసియేషన్ సభ్యులు ఆంజనేయులు యాదవ్, విజయ్ భాస్కర్, విజయ్ కుమార్, కిరణ్, మురళి, దేవేందర్, ఝాన్సీ, జాషువ, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : ఎర్రబెల్లి సతీష్ రావు



ఆల్విన్ కాలనీ మేజర్ న్యూస్ : సామాజిక న్యాయం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృాఎషి ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని శేరిలింగంపల్లి నియోజకవర్గం అల్విన్ కాలనీ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్రబెల్లి సతీష్ రావు అన్నారు. భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా డివిజన్ ఎల్లమ్మబండ పీజేఆర్ చౌరస్తాలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ రావు మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయక మని, దేశానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. కులరహిత సమాజం కోసం పోరాడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ అని దేశానికి ఆయన చేసిన సేవలను నేటి తరానికి తెలియచెప్పే బాధ్యత మనందరికీ ఉందని గుర్తు చేశారు. స్వాతంత్ర్య సమరమోధుడిగా, ఉప ప్రధానిగా, సామాజిక వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన సమ సమాజ దార్శనికుడిగా జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలు మహోన్నతమైనవని కొనియాడారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు సాయి గౌడ్, రాము, రాజు, శ్రీనివాస్, అరవింద్, ఖాజా, అనిల్, శేఖర్, శంకర్ గౌడ్, లక్ష్మి, చంద్రకళ ఇతర ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా తీసుకోవాలి : కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్



మల్కాజిగిరి,మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవ లను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరూ పని చేయాలని ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ అన్నారు. శని వారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సంద ర్భంగా డివిజన్ పరిధిలోని బిజేఆర్ నగర్ లోని ఆయన విగ్రహానికి స్థానిక కార్పొరేటర్ వై.ప్రేమ్ కుమార్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని చింతల బస్తీలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కార్పొరేటర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించా రు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడు తూ...బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన కృాఎషి ఎనలేనిదన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తు న్న సంక్షేమ ఫలాలు పేదలకు అందేలా కృాఎషి చేయాలని ప్రేమ్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమంలో వీహెచ్ పి జిల్లా అధ్యక్షుడు ఎన్. వినయ్, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షు డు వెంకటేష్ యాదవ్, సీనియర్ నాయకులు బీకే శ్రీనివాస్, ఉమేష్ సింగ్, నోరి సత్యమూ ర్తి, బాబు, సత్యనారాయణ, భిల్లా, రత్నభూ షణం, సిరిగిరి రాజు,బ్రహ్మయ్య, రోజారమణి, వెంకటేష్, సలీమ్, ఎండి అక్తర్, కిషోర్, రాహు ల్, రంగ మ్మ, మోహినుయుద్దీన్, మౌసిన్, ఫసియు ద్దీన్, రవీందర్, రామకృాఎష్ణ,రవి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ నేత జగ్జీవన్ రామ్



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : బాబు జగ్జీవన్ రామ్ నేటి తరం రాజకీయ నాయకులకు ఆదర్శప్రాయుడని కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ కొనియాడారు. ఆయన మార్గం నేటి తరానికి ఆదర్శం కావాలని కోరారు. శనివారం హిమాయత్ నగర్ డివిజన్లో మాజీ ఉప ప్రధాని, కార్మిక నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతిని వివిధ పార్టీల నాయకులతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి కార్పొరేటర్ దంపతులు పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. అట్టడుగు స్థాయి నుంచి స్వయంకృాఎషితో 40 వీళ్లపాటు సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని గడిపిన మహానేత అన్నారు. నెహ్రూ, ఇందిరా మంత్రివర్గంలో వివిధ శాఖలను నిర్వహించిన గొప్ప నాయకుడు అన్నారు. రక్షణ, కార్మిక , వ్యవసాయ మంత్రిగా పనిచేసి చెరగని ముద్ర వేశారని అన్నారు. ఆయన చూపిన బాటలో మనమందరం నడిచినప్పుడే ఆయనకు ఘనమైన నివాళి దక్కుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి రామన్ గౌడ్, రాజేందప్రస్రాద్, ప్రియరాజ్, సంజీవరెడ్డి, రమేష్, ప్రదీప్ రెడ్డి, మహేష్, జాకీ, పూర్ణచందర్, జోసఫ్, జైస్వాల్, కొండయ్య ,సాయి, శ్రీనివాస్ ,అఖిల్, జగదీష్, ఆలీ ,ఆదర్శ్ ,జాహెద్ తదితరులు పాల్గొన్నారు.

# సమీక్ష..



డాక్టర్ ప్రభాకర్ జైనీ రాసిన కథల సంపుటి సర్దుకున్నారా– పై సమీక్ష సమావేశం రవీంద్ర భారతి లో జరిగింది.ముఖ్యంగా సర్దుకున్నారా – కథపై పలువురు సాహితీ వేత్తలు ప్రసంగించారు. విహారిరమాదేవి కులకర్ణిమౌనశ్రీ మల్లిక్ విజయ లక్ష్మి రచయిత ప్రభాకర్ జైనీ పాల్గొన్నారు. కొత్త కథల సంపుటి నాన్న గది –ఆవిష్కరించారు .:**ముషీరాబాద్ / రవీంద్ర భారతి మేజర్ న్యూస్**

# లైబ్రరీ పెన్షనర్ల సమావేశం




తెలంగాణ ప్రభుత్వ పెన్షనర్ల జేఏసీ సమావేశము★ ఆదివారం జేఏసీ చైర్మన్ కె లక్ష్మయ్య అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమంలో ★లైబ్రరీ పెన్షనర్ల రాష్ట్ర అధ్యక్షులు కొక్కుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి సోమశివయ్య, గౌరవ అధ్యక్షులు కె వీరప్ప పాల్గొని మన లైబ్రరీ 010 విషయంలో ప్రభుత్వంపై, జేఏసీ తరవున ఒత్తిడి తీసుకురావాల్సిందిగా కోరారు : ముషీరాబాద్ మేజర్ న్యూస్

సూర్య
www.suryaa.com



## భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడిపై ఉంది : నర్సారెడ్డి భూపతిరెడ్డి



దుండిగల్ మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి భారతీయుడుపై ఉందని నర్సారెడ్డి భూపతిరెడ్డి అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి అధ్వర్యంలో 2,22,23 వ వార్డులలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సంధర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ అహింసా పద్ధతిలో పోరాటం చేస్తూ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచి స్వాతంత్రం సిద్ధింపచేసిన మహాత్మా గాంధీతో పాటు ప్రజల స్వేచ్ఛ, సమానత్వం కోసం రాజ్యాంగం రచించిన బాబా సాహెబ్ అంబేద్కర్ లను బిజెపి ఆర్ఎస్ఎస్ అవమానపరుస్తున్నాయని మండిపడ్డారు. పార్లమెంట్ సాక్షిగా కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ కు వ్యతిరేకంగా చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని అన్నారు. మహనీయుల ఆశయాలను కాపాడటంతో పాటు ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన రాజ్యాంగాన్ని పరిరక్షించడానికి కాంగ్రెస్ అగ్రనేత లోకసభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దేశవ్యాప్తంగా జై బావు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. ఈ పాదయాత్ర ద్వారా రాజ్యాంగ గొప్పతనాన్ని ప్రజలకి తెలియజేయడంతో పాటు మహనీయులను స్మరించేందుకు వారు చేసిన సేవలను నేటి తరానికి తెలియజేయపరిచే ఉద్దేశంతో ఈ బ్రాహత్తర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు చిట్ల దివాకర్, వీరబాబు, బండ్ల విజయ్, వాసు, శ్రీనివాస్, రమేష్, గోలి శ్రీనివాస్, మండాడి రమేష్, గూడూరు మురళీకృష్ణ, శ్రీను, ఇంద్రజిత్ రెడ్డి, కడియాల ఇందిర, గోలి విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, చౌదరి, అరవింద్, కోలన్ జీవన్ రెడ్డి, కుమార్ యాదవ్, సురేష్ యాదవ్, నారాయణ రెడ్డి, రఫాత్, మహేష్, శ్రీశైలం యాదవ్, రాములు నాయక్, నాని, బల్వంత్ రెడ్డి, రవి, పండు శ్రీనివాస్, మేకల క్రాంతి, రమేష్, గంగాధర్, రాజి రెడ్డి, సురేందర్, నవీన్, మురళి కృష్ణ, శ్రీనివాస్, అలాటి శ్రీనివాస్, అంజనేయులు వర్మ, మధుసూదన్ రెడ్డి, చిరంజీవి, రాంచందర్ నాయక్, హరియా నాయక్, లోకనంద్, శ్రీకాంత్ రెడ్డి, కోటేశ్వరి, మల్లికార్జున్, నవ్య, మౌళీశ్వర్, తులసి దాస్, రవీందర్, మురళి, హరీష్, ప్రశాంత్ రెడ్డి, అది రెడ్డి, రాజేందర్, జీతు, శ్రీదేవి, యశోద, లక్ష్మి, గిరిజ కుమారి, సునీత, బిక్కన్ షా, కరుణ, నగిన, నాగరాజు, సత్యనారాయణ రెడ్డి, స్వరూప, రామ, రాధా, అమరావతి, సరితా, సత్య వతి, దేవి, శివ కుమార్, పవన్, సుబ్బు, మొహ్మద్, వెంకటేష్ రావు యాదవ్, నవీన్, రఘు, వీణ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, రాము యాదవ్ లు పాల్గొన్నారు.




## మహనీయుల జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలి : -మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి



అమీర్ పేట,మేజర్ న్యూస్: మహనీయుల జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని అమీర్ పేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నామన శేషుకుమారి అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ – బాబు జగ్జీవన్ రామ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమానికి ఆమె ముఖ్య ఆహ్వానితులుగా హాజరయ్యారు. బల్కంపేట చౌరస్తాలోని జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శేషుకుమారి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడ్డారన్నారు. వారి హక్కుల కోసం పోరాడిన మహనీయులని కొనియాడారు. అటువంటి వ్యక్తిని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ రవికిరణ్, సిహెచ్ శ్రవణ్ కుమార్, సిహెచ్ శివశంకర్, బిఆర్ఎస్ అమీర్ పేట డివిజన్ అధ్యక్షుడు ఎం.హన్మంత రావు, నాయకులు వనం శ్రీనివాస్, కూతురు నరసింహ, కుమార్, కట్ట బలరాం, మోత్కుపల్లి రమేశ్, ముత్యాల లక్ష్మణ్, ప్రభు గౌడ్, పృథ్వీరాజ్, ముత్యాల కృష్ణ, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా అభివృద్ధే ధ్యేయం : ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

దుండిగల్ మేజర్ న్యూస్ : ప్రజా అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు అన్నారు. శనివారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కాలనీల సభ్యులు, సంఘ సభ్యులు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజును కార్యాలయంలో కలిసారు. ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. అదేవిధంగా నేడు శ్రీ రామ నవమి పండుగ సందర్భంగా పలు ప్రాంతాల్లో జరగబోయే నవమి ఉత్సవాల వేడుకల్లో పాల్గొనాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.



## బడుగుల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్‌రాం : కమిషనర్ ఎన్ వసంత

### అనుకున్నది సాధించిన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్



జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః సామాజిక స్పృహతోనే సామాన్యుడు అసామాన్యుడుగా ఉద్భవిస్తాడని అనుకున్నది సాధించిన వ్యక్తి బాబూ జగ్జీవన్‌రామ్ అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎన్ వసంత అన్నారు. శనివారం బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని పురస్కరించుకుని కార్పొరేషన్ కార్యలయం ఆవరణలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం దళిత భవన్ ఎదురుగా ఉన్న జగ్జీవన్ రామ్ విగ్రహనికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ..అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన ఆదర్శమూర్తి బాబూ జగ్జీవన్‌రాం అని కొనియాడారు. భారతదేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రతి ఒక్కరూ ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని సమాజానికి సేవలందించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డీఈ మాదవచారి , మేనేజర్ నాగేష్ బాబు, ఆర్వో వెంకటేష్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం సీతారాముల కల్యాణోత్సవం



అమీర్ పేట,మేజర్ న్యూస్: శ్రీరామనవమిని పురస్కరించుకొని సీతారాముల కల్యాణోత్సవాలు సనత్ నగర్ డివిజనులోని హనుమాన్ దేవస్థానంలో కన్నుల పండువగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లోని తొలిరోజైన శనివారం మహిళలతో పసువుకొట్టించి సీతారాముల వారికి 108 కలశాలతో మంగళ స్నానం చేయించారు. వేదమంత్రోచ్చారణల మధ్య దేవస్థాన ప్రధాన అర్చకుడు రవీందచ్రార్యులు, ఇతర అర్చకులు సీతారాముల జంటకు మంగళ స్నానం జరిపించారు. ముఖ్య ఆహ్వానితులుగా హాజరైన స్థానిక కార్పొరేటర్ కొలను లక్ష్మిబాల్ రెడ్డి దంపతులు మంగళ స్నానంలో భాగస్వాములయ్యారు. ఆద్యంతం కమనీయంగా సాగిన ఉత్సవాలు భక్తుల మనసుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపాయి. ఈ విషయమై దేవాలయ ఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ నేడు, రేపు కూడా శ్రీరామనవమి ఉత్సవాలు దేవస్థానంలో అంగరంగ వైభవంగా జరుగుతాయన్నారు. నేడు జరిగే శ్రీసీతారామ కల్యాణోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. అన్నప్రసాదాన్ని స్వీకరించి దైవానుగ్రహానికి పాత్రులు కావాలని ఆకాంక్షించారు. సోమవారం సాయంత్రం 7 గంటలకు శ్రీరామ పట్టాభిషేక ఘట్టం ఉంటుందని వెల్లడించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఘన నివాళులు

### – అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్






హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో; భారత మాజీ ఉప ప్రధానమంత్రి డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ గారి జయంతిని సందర్భంగా అత్తిలి అరుణ శ్రీనివాస్ గౌడ్ మరియు డివిజన్ నాయకులతో కలిసి,విక్టోరియా రాణిగంజ్ మరియు అంబేద్కర్ నగర్ ప్రాంగణంలో స్థానిక బస్తివాసులు ఏర్పాటుచేసిన బాబు జగ్జీవన్ రామ్ గారి విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో శివకుమార్, అర్జున్, మల్లేష్,కిరణ్,రామచందర్,బాలు, దేవరాజ్,గణేష్, సాగర్,దత్త, జనార్ధన్,వినయ్ కుమార్, కిషోర్,అభిషేక్ తదితరులు పాల్గొన్నారు

## బాబు జగ్జీవన్ రామ్‌కు నివాళి



హయత్ నగర్, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం హయత్ నగర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో హయత్ నగర్ మాజీ కార్పొరేటర్ సామ తిరుమలరెడ్డి, గుడాల మల్లేష్, భాస్కర్ సాగర్, ఎర్ర రవీందర్, పారంద స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో సగర్వంగా ఏస్-2025 అవార్డుల ప్రదానం

## పాఠ్యేతర కార్యలాపాలు, క్రీడలు, సమాజ సేవ, నాయకత్వంలో అసాధారణ ప్రతిభ చూపిన విద్యార్థులకు సత్కారం




హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని డైరెక్టరేట్ ఆఫ్ స్టూడెంట్ లైఫ్ శనివారం ప్రతిష్టాత్మక ఏస్-2025 అవార్డుల ప్రదానోత్సవాన్ని సగర్వంగా నిర్వహించింది. పాఠ్యేతర కార్యకలాపాలు, క్రీడలు ,సమాజ సేవ, నాయకత్వంలో అసాధారణ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరించింది. వారితో పాటు ఉత్తమ సహాయ సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, ఎన్ సీసీ క్యాడెట్ల అమూల్యమైన సహకారాన్ని కూడా గుర్తించి, వారిని కూడా సముచిత రీతిలో సత్కరించి, ఉత్సాహపరిచింది. బహుళ విభాగాలలోని విద్యార్థుల విభిన్న ప్రతిభ, అత్యుత్తమ ప్రదర్శనలను ప్రశంసిస్తూ మొత్తం 52 అవార్డులను గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-స్టూడెంట్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ ప్రదానం చేశారు. విద్యతో పాటు సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించడంలో గీతం నిబద్ధతకు ఈ కార్యక్రమం ఓ నిదర్శనంగా నిలిచింది. గౌరవనీయమైన అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు తదితరులు హాజరైన ఈ ఏస్ అవార్డులు-2025 ప్రదానోత్సవం విద్యార్థులకు ప్రేరణగా నిలవడమే గాక, వర్సిటీ యొక్క అత్యుత్తమ ప్రదర్శన, నాయకత్వ వారసత్వాన్ని మరింత బలోపేతం చేస్తుందనడంలో అతిశయోక్తి లేదు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ఘన నివాళి





హయత్ నగర్, మేజర్ న్యూస్: భారత మాజీ ఒక ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం ఆయన విగ్రహాలకు, చిత్రపటాలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎల్ బి నగర్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పిసిసి ప్రచార కమిటీ చైర్మన్ మధు యాస్కి గౌడ్, పిసిసి మాజీ కార్యదర్శి, ఎల్ బి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దగౌని రామ్మోహన్ గౌడ్, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి పాల్గొని బాబు జగజ్జీవన్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో లింగోజిగూడ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్ రెడ్డి, వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దెంది శశిధర్ రెడ్డి, లింగోజిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పల్ల శ్రీధర్ గౌడ్, గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, గణేష్ నాయక్, నాయకులు తులసి శ్రీనివాస్, వెంకట్రామి రెడ్డి, ఆడాల రమేష్, జహంగీర్ బాబు గౌడ్, కందికంటి శ్రీధర్ గౌడ్, శ్రీధర్, స్వామి, అరుణ్, యాదయ్య, యాదగిరి తదితరులున్నారు.

# బాబు జగ్జీవన్ రామ్‌కు ముద్దగౌని లక్ష్మీప్రసన్న నివాళి



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః స్వాతంత్ర్య సమర యోధుడు, భారత మాజీ ప్రధాని బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకొని సాహెబ్‌నగర్‌లోని డా.అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలకు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న పూల మాలలు వేసి నివాల్లు అర్పించారు. ఈ సందర్భంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం జగ్జీవన్ రామ్ చేసిన సేవలను ఆమె కొనియాడారు. కార్యక్రమంలో జగ్‌మోహన్, కొంగరి మహేష్, యంజాల బిక్షపతి, లక్ష్మయ్య, మధు, బైండ్ల బిక్షపతి గునగంటి మహేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ : మాజీ మేయర్ మేకల కావ్య

జవహర్ నగర్, మేజర్‌న్యూస్ః సామాజిక న్యాయం కోసం అణగారిన వర్గాల హక్కుల కోసం అలుపెరగని పోరాటం చేసిన గొప్ప విప్లవ యోధుడు బాబూ జగ్జీవన్‌రామ్ అని జవహర్‌నగర్ మున్సిపల్ కార్పోరేషన్ మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్‌జయంతిని పురస్కరించుకుని మేడ్చల్ జిల్లా జవహర్‌న గర్ మున్సిపల్ కార్పోరేషన్‌లోని ఆయన విగ్రహనికి బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు భాషవోని కొండల్‌ముదిరాజ్, జిల్లా నాయకులు డాక్టర్ ఆలూరి రాజశేఖర్‌తో కలిసి ఆమె పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ మేయర్ మేకల కావ్య మాట్లాడుతూ...అణగారిన వర్గాల జీవితాల్లో వెలుగులు నింపిన సంఘ సంస్కర్త, కుల రహిత సమాజం కోసం పోరాడిన వీరుడు డాక్టర్ బాబు జగ్జీవన్‌రాం అని కొనియాడారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తామన్నారు.




ఈకార్యక్రమంలో మహనీయుల ఉత్సవ కమిటి అధ్యక్షులు సురెందర్, ప్రధాన కార్యదర్శి మొగిలిపాక పర్శరాములు, బీఆర్ఎస్ నాయకులు బండి నవీన్‌గౌడ్, కూటికంటి వెంకటేష్‌గౌడ్, సాయిలు, గండి శ్రీనివాస్, గడ్డమీది విజయ్, కొమురయ్య, మొగిలిపాక వెంకటేష్, వెంకట్‌నర్సయ్య, సాయి, సిద్దులుయాదవ్, గున్న సంధ్య, కార్యకర్తలు తదితరులు పాల్గోన్నారు.

# ఏప్రిల్ 10వ ఎస్.ఎఫ్.సి కాలనీలో బ్లడ్ డొనేషన్ క్యాంప్

## కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేసిన చేపూరి శంకర్



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃమహాత్మా జ్యోతి బా పూలే 198వ జయంతి సందర్భంగా ఈనెల 10వ తేదీన బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సెల్ఫ్ ఫైనాన్స్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్‌లో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ తెలిపారు. ఈ మేరకు క్యాంప్‌లో పాల్గొనాలని కోరుతు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డిని కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రక్తదానం చేయడం ద్వారా ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడవచ్చని, ఆరోగ్య వంతులైన ప్రతి ఒక్కరు రక్తదానం చేయాలని తద్వారా ప్రాణ దాతలుగా నిలవాలని ఈ సందర్భంగా చేపూరి శంకర్ విజ్ఞప్తి చేశారు.

# ప్రజా నాయకుడు..బాబు జగ్జీవన్ రామ్ : బీజేపీ



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: స్వాతంత్ర సమరయోధుడుగా, ఉప ప్రధాన మంత్రిగా భారతదేశానికి ఎనలేని సేవలు అందించిన ప్రజా నాయకుడు బాబు జగ్జీవన్ రామ్ అని బీజేపీ నాయకులు కొనియాడారు. శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో నాయకులు పాల్గొని ఆ మహనీయు ని చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బాల్ లింగం, రాష్ట్ర ఎంబీసీ కార్పొ రేషన్ మాజీ చైర్మన్ తాడూరు శ్రీనివాస్, బిజెపి ఓబీ సీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొమ్మాటి సంతోష్ కుమార్, బిజెపి నాయకు లు శంకర్ గౌడ్, సాయి, నవీన్, శ్రీకాంత్ యా దవ్, సుశీల, మురళి, వెంకటేష్ తదిత రు లు పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత 'బాబు జగ్జీవన్ రామ్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత ఉప ప్రధాని, బాబు జగ్జీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, నవభారత నిర్మాతాల్లో ప్రముఖులని దళిత బహుజన మహిళ సేవా సంఘం ఫౌండర్ భట్టు భాగ్యారాణి మాదిగ, ప్రధాన కార్యదర్శి షేక్ జాన్ బీ అన్నారు. శని వారం మల్కాజిగిరి చింతలబస్తీలోని బాబు జగ్జీవన్ రామ్ , డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ విగ్రహాలకి వారు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..బాబుజగ్జీవన్ రామ్ రాజకీ య నాయకులే కాకుండా, ప్రముఖ స్వాతం త్ర్య సమర యోధుడిగా, దార్శనికులుగా నవ భారత నిర్మాణంలో ప్రముఖులుగా కీర్తిం చబ డినారన్నారు. ప్రతి ఒక్కరూ ఆ మహనీయు లు చూపిన బాటలో నడవాలన్నారు. వారి ఆశయ సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని సూచించారు. దళిత, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పని చేయాల్సిన అవసరం ఎంతైె నా ఉందని వారన్నారు.

# 42 శాతం రిజర్వేషన్లకు రాజ్యాంగ రక్షణ అవసరం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చితేనే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు పరిరక్షణ ఉంటుందని ప్రముఖ రాజ్యాంగ నిపుణులు న్యాయవాది తమిళనాడు ఎంపీ విల్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం, ఆల్ ఇండియా బ్యాక్వర్డ్ క్లాసెస్ ఫెడరేషన్, ఆల్ ఇండియా ఓపిసి స్టూడెంట్స్ అసోసియేషన్ సంయుక్తా ఆధ్వర్యంలో సామాజిక న్యాయానికి 42% బి సి రిజర్వేషన్లు దిక్సూచి అనే అంశంపై శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్లో సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు బిసి ఇంటలెక్చువల్స్ ఫోరం చైర్మన్ టి. చిరంజీవులు అధ్యక్షత వహించగా ఎంపీ విల్సన్, ఆల్ ఇండియా ఓబీసీ కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య, మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్, ప్రముఖ డాక్టర్ వుంజాల వినయ్ కుమార్, ఓబీసీ లాయర్స్ జేఏసీ చైర్మన్ రాజు, దేవరాజు తదితరులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎంపీ విల్సన్ మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ మౌలిక స్వరూపానికి అనుకూలంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చే పాలసీలను చట్టాలను కోర్టులు కొట్టివేయలేవని ఆయన వివరించారు. 1994 సంవత్సరం నుంచే తమిళనాడులో 69 శాతం రిజర్వేషన్లు అమలవుతున్నాయని, రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చడం వల్లనే ఇది సాధ్యమైందని ఆయన తెలిపారు. తమిళనాడులో సామాజిక న్యాయ ఉద్యమ ఫలితంగా నేడు దేశవ్యాప్తంగా సామాజిక న్యాయానికి తమ రాష్ట్ర ముఖ్యమంత్రి ఛాంపియన్ గా నిలిచారని చెప్పారు. తమిళనాడు రాష్ట్రంలో పెరియార్, అన్నాదురై, కరుణానిధి వంటి మహనీయులు రిజర్వేషన్ల కోసం ఉద్యమాలు చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. రిజర్వేషన్లు 50% మించ కూడదన్న కోర్టు తీర్పులను అధిగమించి రిజర్వేషన్లు అమలు చేయడానికి ప్రధాన కారణం ఆనాడు తమిళనాడులోని అన్ని రాజకీయ పక్షాలు ఒకటైనందునే ఇది సాధ్యమైంది అన్నారు. ప్రస్తుతం భారత దేశంలో డీ లిమిటేషన్ చేయడం వల్ల దక్షిణ భారతదేశంలో ఎంపీల సంఖ్య తగ్గి రేపు చట్టాలు తయారు చేయడంలో చాలా నష్టం జరుగుతుందని అన్నారు. ఇప్పుడు జరగబోయే డీలిమిటేషన్ కు వ్యతిరేకంగా మనం ఉద్యమం చేయని పక్షంలో భవిష్యత్తులో ఎవరు దక్షిణాది రాష్ట్రాలను పట్టించుకోకుండానే నిర్ణయాలు జరుగుతాయని అన్నారు. దీనివల్ల దక్షిణ భారతదేశ ప్రజలు చాలా నష్టపోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు ఓబిసి కమిషన్ మాజీ చైర్మన్ జస్టిస్ వంగాల ఈశ్వరయ్య మాట్లాడుతూ... గతంలో చట్టం చేయకుండా జీవోలుతో వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు రిజర్వేషన్లు తెస్తే, ఆయా హైకోర్టులు, సుప్రీంకోర్టు కొట్టి వేసిన పలు తీర్పులను వుటంకిస్తూ వివరాలు చెప్పారు. రాజ్యాంగము, చట్టాల మీద, రిజర్వేషన్ల మీద అవగాహన లేనివారు తమను విమర్శిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ అడ్వకేట్ జనరల్ బిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ... శాస్త్రీయ ఆధారాలతో కూడిన కులగణన లెక్కలు చట్టాలు లేకుండా జీవోలు తెస్తే కోర్టులు కొట్టివేసినయని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ఉద్యమకారులు, సంఘాలు వివిధ రాజకీయ పార్టీల బీసీ నేతలందరూ ఏకమై బీసీల రిజర్వేషన్లు అమలుకై పోరాటాలు చేయాలని బీసీ ఇంటలెక్చువల్స్ ఫారం చైర్మన్ టీ చిరంజీవులు పిలువునిచ్చారు. సంఘాల మధ్య నేతల మధ్య మనస్పర్ధలు వీడి 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, అనుగుణంగా ఉద్యమం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటనికి పూలమాల లేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బిసి ఇంటలెక్చువల్స్ కోర్ కమిటీ సభ్యులు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షులు చామకూర రాజు, కె వి గౌడ్, కోలా జనార్దన్, అవ్వారు వేణు, కొండల గౌడ్, బొమ్మ రఘురాం, ఒంటెద్దు నరేందర్, కిరణ్, వీరస్వామి, శ్రీకాంత్, శీను తదితరులు పాల్గొన్నారు

## ఐఏపీబీ ఆగ్నేయాసియా ప్రాంతీయ అధ్యక్షునిగా మరోమారు ఎన్నికైన ఎల్వీపీఈఐ డాక్టర్ రోహిత్ ఖన్నా

### నాలుగేళ్ళ పదవీ కాలానికి సభ్యులుగా ఎన్నికయ్యే ఐఏపీబీ ప్రాంతీయ అధ్యక్షత ఓ స్వచ్ఛంద నాయకత్వ పదవి



హైదరాబాద్, 5 ఏప్రిల్ 2025: ఎల్ వి ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్లో ప్రజారోగ్య నెట్వర్క్ డైరెక్టర్గా పనిచేస్తున్న డా రోహిత్ ఖన్నా, ఇంటర్నేషనల్ ఏజెన్సీ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ బ్లైండ్నెస్ (ఐఏపీబీ)కి ఆగ్నేయాసియా ప్రాంతీయ అధ్యక్షునిగా మరోమారు ఎన్నికయ్యారు. 1975లో స్థాపించబడిన ఐఏపీబీ ఓ ప్రముఖ కంటి ఆరోగ్య సంస్థ. ఇది ప్రపంచవ్యాప్తంగా 250కంటే ఎక్కువ సంస్థలు సభ్యులుగా ఉన్న సమాఖ్య. ఈ సమాఖ్యలో అంతర్జాతీయ దాతృత్వ సంస్థలు, కంటి ఆసుపత్రులు, విద్యా సంస్థలు, వృత్తిపరమైన సంస్థలతో పాటు కార్పొరేట్ సంస్థలు కూడా ఉన్నాయి. ఐఏపీబీ ప్రాంతీయ అధ్యక్షునిగా, డాక్టర్ ఖన్నా ఐఏపీబీ గ్లోబల్ ఆఫీస్ సమన్వయంతో, సార్వత్రిక కంటి ఆరోగ్య ఆవశ్యకతను సమర్థించడానికీ, నివారణయోగ్యమైన అంధత్వాన్నీ, దృష్టి లోపాన్నీ అరికట్టడంతో ప్రాంతీయజాతీయ కార్యకలాపాలను బలోపేతం చేయడానికీ, ఆగ్నేయాసియా ప్రాంతంలోని వాటాదారులతో కలిసి పనిచేస్తారు. ప్రాంతీయ అధ్యక్షులు ఐఏపీబీ ట్రస్టీలుగా కూడా సేవలందిస్తారు, ఆ రకంగా ఐఏపీబీ వ్యూహరచనకు, పాలనకూ ప్రపంచవ్యాప్తంగా దోహదపడతారు. కంటి ఆరోగ్య అనుకూలవాదనలో గ్లోబల్ లీడరైన ఐఏపీబీ అజెండాను ఆయన ముందుకు తీసుకెళ్ళటానికి కృషిచేస్తారు. అందుకు గాను, వరల్డ్ సైట్ డే (డబ్ల్యుఎస్డి)లాంటి ప్రచార కార్యక్రమాలకు సమన్వయకర్తగా వ్యవహరిస్తారు. అంతేకాక 2030 ఇన్ సైట్, యూఎన్ ఫ్రెండ్స్ ఆఫ్ విజన్ గ్రూప్, విజన్ 2020, విజన్ ఫర్ ది కామన్వెల్త్లాంటి కార్యక్రమాలకు ఆయన నేతృత్వం వహిస్తారు.

నివారణయోగ్యమైన దృష్టి నష్టాన్ని అంతం చేయడానికి ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేటట్లుగా, సుగమంగా, భేదభావరహితంగా కంటి సంరక్షణనూ, పునఃస్థాపన సేవలనూ అందించడానికి కృషిచేయడం ద్వారా ఐఏపీబీ కంటి ఆరోగ్య సంరక్షణా రంగంలో గ్లోబల్ వాయిస్గా ఉంది.

ఐఏపీబీ ఆగ్నేయాసియా సభ్య దేశాలలో బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, ఇండోనేషియా, పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ కొరియా, మాల్దీవ్స్, మయన్మార్, నేపాల్, శ్రీలంక, థాయిలాండ్, తైమూర్-లెస్టే ఉన్నాయి. **డా రోహిత్ ఖన్నా గారి గురించి:** డా రోహిత్ సి ఖన్నా, ఎల్వీపీఈఐ గుళ్ళపల్లి ప్రతిభా రావు ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ అడ్వాన్స్మెంట్ ఆఫ్ రూరల్ ఐ కేర్లో ప్రజారోగ్య యూనిట్కు నెట్వర్క్ డైరెక్టర్గా పనిచేస్తున్నారు. ఆయన సామర్థ్య నిర్మాణ కార్యక్రమాలకు నేతృత్వం వహించడంలోనూ, ఐఏపీబీతో పాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ)లాంటి జాతీయ-అంతర్జాతీయ సంస్థలతో సమాలోచనలు జరపడంలోనూ విస్తృత అనుభవం కలిగి ఉన్నారు. మైలురాయి అధ్యయనంగా గుర్తింపు పొందిన ఆంధ్రప్రదేశ్ ఐ డిసీజ్ స్టడీ




(ఏపీఇడీఎస్)లాంటి అనేక అధ్యయనాలకు డా ఖన్నా నేతృత్వం వహించారు. 200కు పైబడిన పీర్-రివ్యూడ్ పత్రికల్లో ప్రచురణలు చేసిన ఆయన అనేక పత్రికల సంపాదకీయ సమితుల్లో ఉన్నారు. వివిధ ఇంటర్వెన్షనల్ ఫలితాలను అధ్యయనం చేయడంపై, వృద్ధాప్య-శిశు సంబంధిత కంటి ఆరోగ్యంపై దృష్టి సారించిన ఆయన కృషికి అనేక ప్రతిష్ఠాత్మక పరిశోధన గ్రాంట్లను అందుకున్నారు. కంటిశుక్లం, గ్లాకోమా వైద్యకీయ పరిశోధనలో ఆయన ఆసక్తి రంగాలు.

**మొదటి పదవీకాలం (2021-2024) లో డా ఖన్నా సాధించిన కీలక విజయాలు:** ఆగ్నేయాసియా ప్రాంతంలోని అన్ని ఆరోగ్య మంత్రిత్వ శాఖలచే ఆమోదించబడిన ప్రాంతీయ చర్య ప్రణాళిక రూపకల్పన జాతీయ స్థాయిలో ఇంటిగ్రేటెడ్ పీపుల్-సెంటర్డ్ ఐ కేర్ (ఐపీఈసి) 2030 ఇన్ సైట్ వ్యూహ ప్రారంభం, ఈ దిశగా అనేక దేశాలలో జాతీయ ప్రణాళికల అభివృద్ధి ర ఐ కేర్ సిచుయేషన్ అనాలిసిస్ టూల్ (ఇసిఎస్ఎటి) పరిశీలనలతో పాటు ప్రాంతంలోని చాలా దేశాలలో ఎఫెక్టివ్ కాటరాక్ట్ సర్జికల్ కవరేజ్ (ఇసిఎస్సి) కోసం బేస్లైన్ డేటా సేకరణను పూర్తి చేయడం ర ప్రాంతంలో ఎఫెక్టివ్ రిఫ్రాక్టివ్ ఎర్రర్ కవరేజ్ (ఇఆర్ఈసి) కోసం నిరంతర డేటా ఉత్పత్తి ర జ్ఞాన వినిమయం కొరకు బలపడిన సహకారం తమ రెండవ పదవీకాలాన్ని ప్రారంభించే డా ఖన్నా కొనసాగించే కార్యాలు: ప్రాంతంలోని వాటాదారులందరి సౌజన్యంతో ఐఏపీబీ, డబ్ల్యూహెచ్ఓల యూనివర్సల్ హెల్త్ కవరేజ్ అజెండాను ముందుకు తీసుకెళ్లడం రాబోయే దశాబ్దం కోసం దేశ-నిర్దిష్ట ప్రణాళికలను రూపొందించడం ర ప్రాంతీయ కంటి ఆరోగ్య కార్యక్రమాలకు మద్దతునిచ్చే నిధుల సదావకాశాలను అన్వేషించడం ర అలైడ్ ఆప్తాల్మిక్ సిబ్బంది కోసం మానవ వనరుల అభివృద్ధిని బలోపేతం చేయడం ప్రాంతంలో కొత్త ఐఏపీబీ సభ్యులను గుర్తించి, కార్య వ్యాప్తిని విస్తరించడానికి వారిని సభ్యులుగా చేర్చుకోవడం మరింత సమాచారానికి దయచేసి సంప్రదించండి : 9959154371 / 9963980259

## ఘనంగా బాబు జగజీవన్ రామ్ జయంతి –

### పైలట్ సిద్దార్థ యాదవ్ కు ఎమ్మెల్యే, కార్పొరేటర్ ఘన నివాళి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్:బాబు జగజీవన్ రామ్ జయంతి సందర్భంగా శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ వి.శ్రవణ్ కుమార్ ఓల్డ్ మల్కాజిగిరి బొడ్రాయి వద్ద ఉన్న బాబు జగ్జీ వన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.శుక్రవారం గుజరాత్ లోని జాంనగర్ లో భారత వైమాన దళ పైలట్ 28 ఏళ్ల యువకుడు సిద్దార్థ యా దవ్ మరణించడంతో ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే, కార్పొరేటర్ మాట్లాడుతూ.. పాడైపోయిన జాగవార్ విమానం జనావా సాలపై పడినా, ప్రజలకు ఎటువంటి నష్టం జరగ కుండా మైదానం లో ల్యాండ్ అయ్యే విధంగా చేసి విధి నిర్వహణలో ప్రమాదవ శాత్తు తన ప్రాణాలను సిద్దార్థ కోల్పోవడం దురదృష్టకరం, బాధాకరమన్నారు.సిద్దార్థ యాదవ్ తన తల్లి తండ్రులకు ఏకైక సంతా నమని, 10 రోజుల క్రితం అతనికి ఎంగేజ్మెంట్ అయిందని ఇంతలోనే ఈ ఘటన చోటుచేసు కోవడం శోచనీయమన్నారు. ఆయన కుటుం బం 4 తరాలుగా భారత సైనిక దళానికి సేవ లు అందించారని జోహార్ సిధార్థ యాదవ్ అంటూ ఘన నివాళులర్పించారు. బ్రతికి ఉన్నపుడు కాదు, చివరి శ్వాస లో భరత్ మాత కీ జై అన్నోడే నిజమైన దేశ భక్తుడు అని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు నందుయాదవ్, సునీల్ యాదవ్, జోగు వెంకటేష్, వేణు యాదవ్, వెంకట్ యాదవ్,రవి, ఆచార్య, జైకృష్ణ, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



స్వాతంత్ర సమర యోధుడు, సంగ సంస్కర్త,భారత దేశ మాజీ ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను కాప్రా సర్కిల్ పరిధిలో పలుచోట్ల అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో బి జె ఆర్ కాలనీ లోని ఆయన విగ్రహానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి ,ఉప్పల్ అడహక్ కమిటీ మెంబర్ నీరు కొండ సతీష్ బాబు పూల మాల వేసి నివాళులు అర్పించారు.

**కాప్రా:మేజర్ న్యూస్**

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలి

### మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : బాబూ జగ్జీవన్ రామ్ను స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకెళ్లాలని మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు అన్నారు. బాబు జగ్జీవన్ రాం 117 వ జయంతి సందర్భంగా శేరిలింగంపల్లి లోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలో రిక్షాపుల్లర్స్ కాలనీల ఆయన విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ జగ్జీవన్ రాం స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అని కొనియాడారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చి అతను బాబూజీగా ప్రసిద్ధుడయ్యాడని అన్నారు. భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించారనీ అన్నారు. 1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించారన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల పెద్ద భాస్కర రావు , మాచర్ల భద్రయ్య, ఆంజనేయులు, బాబు, యశ్వంత్, ప్రవీణ్, విక్రం, బాబు, మురళి, రాజేందర్, రామచందర్, బాబురావు, సోమయ్య, కె.వి. రావు, జై, కిరణ్, వెంకట్, రాములు, రాజు, రవీందర్, హరీష్, వినయ్, నవీన్, రవి, వెంకటేష్, మురళి, శానప్ప, మోహన్ చారి, రామ్మూర్తి, మాధవి రెడ్డి, శైలజ, అనురాధ, రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణకు మహిళలు ముఖ్యమంత్రి కావాలి

## ఓబీసీ సెంట్రల్ కమిటీ చైర్మన్ ఎం భాగ్యలక్ష్మి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : తెలంగాణలోని మహిళలంతా ఏకమైతే ముఖ్యమంత్రి కావడం చాలా సులువనీ ఓబీసీ సెంట్రల్ కమిటీ వ్యవస్థాపక చైర్మన్ ఎం భాగ్యలక్ష్మి ఉన్నారు. శనివారం బషీర్బాగ్ ,ప్రెస్ క్లబ్లో ఓబీసీ సెంట్రల్ కమిటీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ పోశం సునీత శ్రీనివాస్ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చైర్మన్ ఎం భాగ్యలక్ష్మి , బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాధించుకున్న మహిళా బిల్లులో ఓ బి సి మహిళా కోట ఇవ్వాలని అన్నారు. పంచాయతీ నుంచి పార్లమెంటు వరకు 50 శాతం స్థానాలను మహిళలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని 17 పార్లమెంటులకు త్వరలో ఇన్చార్జిలను నియమిస్తామని తెలిపారు. వివిధ పార్టీల మహిళలతో ప్రతి నియోజకవర్గంలో మహాకూటములను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. మహిళలను ఏకం చేస్తే రాజ్యం తమదే అవుతుందని వెల్లడించారు. గడిచిన పదేళ్లలో మహిళలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. సంచార జాతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం డాక్టర్ పోశం సునీత శ్రీనివాస్ మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన ఓబీసీ మహిళలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్ ఎం భాగ్యలక్ష్మి ఆశయాలుకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు రాపోలు వీర మోహన్ ,జ్యోతి, దానకర్ణాచారి, రాజ్ నారాయణ ముదిరాజ్, రమా ముదిరాజ్, సుజాత, శిరీష ,అందే జ్యోతి, జిల్లా రఘు, పరమేష్, వివేక్ తదితరులు పాల్గొన్నారు

## దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం : ఎమ్మెల్యే గాంధీ





మాదాపూర్,మేజర్ న్యూస్ : వేసవి కాలంలో జల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి శాసన సభ్యులు అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా,తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి విశేష సేవలందించిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 117వ జయంతి సందర్భంగా శనివారం మాదాపూర్ డివిజన్ రాజారాం కాలనీకి చెందిన సీనియర్ నాయకులు రఘునాథ్ రావు ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. అందరూ ముందుకు వచ్చి స్వచ్ఛందంగా చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి, చాంద్ పాషా,అక్బర్ ఖాన్, నాయకులు కార్యకర్తలు,అభిమానులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు కృషి : నరేశ్ ముదిరాజ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ బడుగు , బలహీన వర్గాల ఆశాజ్యోతి అని ఆయన ఆశయాలు సాధనకు కృషి చేయా లని తెలంగాణ రాష్ట్ర తెలుగు యువత ప్రధాన కార్యదర్శి చింతల నరేశ్ ముదిరాజ్ అన్నారు. శనివారం బాబు జగ్జీ వన్ రామ్ 118వ జయంతి సందర్బంగా మల్కాజిగిరి బీజే ఆర్ నగర్ లోని బాబు జగ్జీ వన్ రామ్ విగ్రహానికి ఆయన, స్థానిక కార్పొ రేటర్ ప్రేమ్ కుమార్ తో కలిసి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ..బాబుజగ్జీవన్ రామ్ చేసిన పోరాటాలు, సాంఘిక న్యాయా నికి చేసిన కృషి, ఆయన దివ్యమైన ఆలోచ నలు, అంకితభావం అందరికీ మార్గదర్శకంగా నిలిచాయన్నారు. సమాజంలో అన్ని వర్గాల వారి అభ్యున్నతికి బాబు జగ్జీవన్ రామ్ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. ఆయన చేసిన సేవలను, ఆశయాలను మనమందరం శాశ్వతంగా గుర్తు పెట్టుకొని,అనుసరించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ గౌతంనగర్ డివిజన్ అధ్య క్షుడు పితాని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు



## అణగారిన వర్గాల అభ్యున్నత కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు బాబు జగ్జీవన్ రామ్ పిఏసి చెర్మన్ అరెకపూడి గాంధీ



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమరయోధుడిగా, సంఘసంస్కర్తగా, తన పరిపాలన దక్షతతో అఖండ భారతావనికి భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ సేవలు అందించారని పిఎసి చైర్మన్ ఆర్కెపూడి గాంధీ అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని పిజెఆర్ నగర్ లో డాక్టర్ శ్రీ బాబూ జగ్జీవన్ రామ్, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాలకు కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ దేశము కోసం పడిన తపన ఎంతో మందికి స్ఫూర్తి దాయకం అని అన్నారు. ఆత్మ విశ్వాసమే ఆయుధం గా దళితుల అభ్యున్నతి కోసం అణగారిన వర్గాల కోసం నిత్యం పాటుపడిన మహానుభావుడు అని అన్నారు. అఖండ భారత ప్రజల స్వేచ్ఛ కోసం పోరాడిన స్వతంత్ర సమరయోధులు, ఆయన జయంతి ని భారతదేశంలో సమానత్వ దినోత్సవంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు, అభిమానులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక న్యాయమే బాపు జగ్జీవన్ రామ్ ఆశయం

### ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా దళిత చైతన్య సంఘం వ్యవస్థాపకుడు ముప్పిడి నవీన్ మాట్లాడుతూ సామాజిక న్యాయమే బాబు జగ్జీవన్ రామ్ ఆశయమని ఆయన అన్నారు. ఆయన జయంతి సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎర్ర జ్యోతి, లలిత, విజయలక్ష్మి, శ్వేత, సంగీత, ప్రవ ళిక, వెంక ట్ తదితరులు పాల్గొన్నారు.

## డా. బాబు జగ్జీవన్ రాంకు ఘన నివాళులు



రహ్మత్‌నగర్, మేజర్ న్యూస్. భారతదేశం మాజీ ఉప ప్రధాన మంత్రి డా.బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి సందర్భంగా బీజేపి నాయకులు ఆయనకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ మేరకు ఎస్పీఆర్‌హిల్స్‌లో గల జగ్జీవన్ రాం విగ్రహానికి పుష్పాలతో నివాళులు అర్పిస్తు దేశ అభివృద్ధికి జగ్జీవన్ రాం చేసిన కృషి , పోరాటాలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నగర అధ్యక్ష్యులు లంకాల దీపక్ రెడ్డి, సీనియర్ నేతలు కొలను సత్యనారాయణ, కుంబాల గంగరాజు, దర్శనం నాగేష్ , డివిజన్ అధ్యక్ష్యులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ , బోరబండ అధ్యక్ష్యులు కొత్త అ , నేతలు చంద్ర మోహన్ , నవీన్, చింటు, రాందారి బాబు, మల్లేష్ గుప్త, శ్రీనివాస్ రెడ్డి, రవి, శంకర్, భాస్కర్, మహేష్ , శివ, శ్యామ్, రామకృష్ణ , లావణ్య, అహ్మద్, నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ బాబూ జగ్జీవన్ రాం జన్మదిన సందర్భంగా ఘనంగా నివాళులు

### డాక్టర్ కోట నిలిమ



హైదరాబాద్ న్యూస్ సిటీ బ్యూరో : బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికై మరియు వారి న్యాయ, సామాజిక సంస్కరణలకై నిరంతర పోరాటం సాగించి ప్రజల గుండెల్లో సుస్థిర స్థానం సంపాదించుకున్న మనిషి, మాజీ ఉపరాష్ట్రపతిగా దేశానికి సేవలందించిన దళితుడు కీ.శే.శ్రీ.బాబూ జగ్జీవన్ రాం గారి జయంతి నేడు. శ్రీ బాబూ జగ్జీవన్ రాం జన్మదిన సందర్భంగా, సనత్ నగర్ నియోజకవర్గంలో భాగమైన రాంగోపాల్ పేట్ డివిజన్లోని రాణిగంజ్ కూడలి వద్ద సనత్ నగర్ కాంగ్రెస్ ఇంచార్జి డా. కోట నీలిమ జగ్జీవన్ రాం విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పిస్తూ ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. నా అనే స్వార్థం వీడి మన అనే మానవత్వాన్ని చాటిచెప్పిన మనిషి జగ్జీవన్ రాం గారు అని డా.కోట నీలిమ అన్నారు. ఇటువంటి సంఘ సంస్కర్తలు, స్వచ్ఛ రాజకీయ నాయకులు చాలా అరుదుగా ఉంటారనీ, వారు తరతరాలకీ స్ఫూర్తిదాయకమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాంగోపాల్ పేట్ డివిజన్ నాయకులు, కార్యకర్తలూ పాల్గొన్నారు.

# అణగారిన కులాల గొంతుక బాబు జగ్జీవన్ జీవన్ రామ్

## – ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దేశంలోని అణగారిన కులాల గొంతుక బాబు జగ్జీవన్ రామ్ అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ కొనియాడారు. దళితోద్యమ నేత, సామాజిక సంస్కర్త బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం, బషీర్ బాగ్ లోని అయన విగ్రహానికి డాక్టర్ దిడ్డి సుధాకర్,పార్టీ రాష్ట్ర నేతలు డా. లక్ష్య నాయుడు, రాకేష్ రెడ్డి, అజీమ్ బేగ్, శహబాజ్, ఎస్.ఎన్. రెడ్డి, మోనికా తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ.. 1935 లో బాబు జగ్జీవన్ రామ్ ఇండియన్ డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ ఏర్పాటులో చాలా ముఖ్యమైన పాత్ర పోషించారని కొని ఆడారు. అణగారిన ప్రజలకు, సామాజిక న్యాయం, సమానత్వం మరియు సంక్షేమం కోసం అనేక ఉద్యమాలను నిర్వహించడాన్ని గుర్తు చేసారు. భారత పార్లమెంట్ లో సామాజిక న్యాయ సూత్రాలను బలంగా నొక్కి చెప్పారని తెలిపారు. సామాజిక అణచివేత మరియు కుల వివక్షకు వ్యతిరేకంగా ఆయన చేసిన యుద్ధాన్ని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక న్యాయం కోసం ఉద్యమించాలని డాక్టర్ దిడ్డి సుధాకర్ పిలుపునిచ్చారు.

# బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం: సతీష్ రెడ్డి

కుల రహిత సమాజం కోసం పాటుపడిన మహనీయుడు బాబు జగ్జీవన్ రామ్ అని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శేరి సతీష్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ జీవితం అందరికీ ఆదర్శప్రాయం అని అన్నారు. భారతదేశంలోనే ఎక్కువ కాలం కేంద్ర క్యాబినెట్ మంత్రిగా పనిచేశారని అన్నారు. ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో యుద్ధంలో ఆయన భారత రక్షణ మంత్రిగా కీలక పాత్ర పోషించారని అన్నారు. కార్యక్రమంలో కంటెస్టెడ్ ఎమ్మెల్యే బి. సంజీవరావు, మేకల మైఖేల్, కెపిహెచ్బి డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు ఫణీంద్ర కుమార్, దేవ సహాయం, ర్ష్మ, సరోజ, కొమ్ము బాబు, రాజు ముదిరాజ్, పిడికిలి గోపాల్ చౌదరి, శ్రీధర్ చారి, గిరి నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# గ్రీస్–ప్రేరేపిత లగ్జరీ, బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ప్రారంభం



హైదరాబాద్, మేజర్ న్యూస్: తుక్కుగుడా ఓ ఆర్ అర్ సమీపంలోని లెమూర్ రోడ్ లో 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ గ్రీస్ వైభవం నుండి ప్రేరణ పొందిన ఆర్కిటెక్చరల్ మాస్టర్ పీస్ బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ కు సంబంధించిన బ్రౌచర్ ను ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని అన్వయా కన్వెన్షన్ లో శుక్రవారం ముఖ్య అతిథులుగా పుష్ప దర్శకుడు సుకుమార్, జాతీయ అవార్డు గ్రహిత డైరెక్టర్ వంశీ పైడిపల్లి చేతుల మీద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20 ఎకరాల్లో బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ ఆహ్లాదకరమైన వాతావరణంలో అధునాతన సౌకర్యాలతో అల్ట్రా–లగ్జరీ జీవితాన్ని గడిపేలా 4 5 బిహెచ్కె ఈస్ట్ ఫేసింగ్ విల్లాస్ సుమారు లక్ష ముప్పైతొమ్మిది వేల చదరపు అడుగుల లో ఏర్పాటు చేసిన విల్లాస్ హైదరాబాద్ కి ఇది ఒక గేమ్ చేంజర్ గా అవుతుంది అని ప్రశంసించారు. బ్రిడ్జ్ గ్రూప్ డైరెక్టర్ ఉజ్వాల్ రావు మాట్లాడుతూ.. మేము గ్రీస్కు చెందింన అసమానమైన అందం, చక్కదనాన్ని హైదరాబాద్కు తీసుకురావాలనుకున్నాము. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ యొక్క ప్రతి అంశం, దాని అద్భుతమైన ఎలివేషన్స్, హస్తకళా మాగ్నిఫికేషన్ ఈ ప్రాజెక్ట్ ప్రతిబింబిస్తుంది. ప్రతి విల్లా మన్నిక, స్థిరత్వం, విలాసంగా ఉండేలా తగుజాగ్రత్తలు నాణ్యమైన ముడిపదార్థాలు, వస్తువులను నిర్మాణంలో వినియోగించినట్లు తెలిపారు. డైరెక్టర్ విక్రమ్ మాట్లాడుతూ.. మేము ఉత్తమమైన, అత్యాధునిక నిర్మాణ పద్ధతులను అనుసరించి పర్యావరణానికి అనుకూలంగా లగ్జరీ గృహాలను నిర్మిస్తున్నట్లు వివరించారు. బ్రిడ్జ్ ఎప్సిలాన్ విల్లాస్ మొదటి రకమైన పోడియం పార్కింగ్ భావనకు మార్గదర్శకత్వం వహిస్తుంది, ఇది గేటెడ్ కమ్యూనిటిలో పూర్తిగా ట్రాఫిక్ రహిత వాతావరణంలో ఏర్పాటు చేశామన్నారు.

# ప్రభుత్వ పెన్షనర్ల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరికి ఖండన





హైదరాబాద్, మేజర్న్యూస్: శనివారం ఉదయం హైదరాబాద్ మూసారాంభాగ్లోని రెవెన్యూ భవన్లో ప్రభుత్వ పెన్షనర్ల జె.ఎ.సి.ఇ.సి సమావేశం చైర్మన్ లక్ష్మయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో తెలంగాణలోని సుమారు 25 పెన్షనర్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. సభ్యులందరూ ఇటీవల కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో ఆమోదించిన "సెంట్రల్ సర్వీసెస్ (పెన్షనర్) రూల్స్" అనే చట్టాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ చట్టం సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధమని, దీనిని వెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా ఐదు డిఎ/డిఆర్లను త్వరితగతిన విడుదల చేయాలని, ఇది వరకే ప్రకటించిన పిఆర్సి నివేదికను తె ప్పించుకొని అమలు చేయాలని, నగదు రహిత చికిత్సను పెన్షనర్లందరికి వెంటనే అమలు చేయాలని కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో చైర్మన్తో పాటు సెక్రెటరీ జనరల్ టి. శుభాకర్రావు, కో–చైర్మన్లు ఎ. రాజేంద్రబాబు, భరత్రెడ్డి, వైస్ చైర్మన్ జ్ఞానేశ్వర్, పుల్లయ్య, తులసి సత్యనారాయణ, జనార్ధన్భట్, ఆర్థిక కార్యదర్శి బి.వి.వి. కృష్ణప్రసాద్లతో పాటు వివిధ సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, సభ్యులు పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం

## వగ్గు చంద్రశేఖర్ రావు





మల్కాజిగిరి, మేజర్ న్యూస్: భారత మాజీ ఉప ప్రధాని, సంఘు సంస్కర్త, స్వాతంత్ర సమరయోధుడు, దివంగత బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని టీడీపీ మల్కాజిగిరి నియోజకవర్గం కో–ఆర్డి నేటర్ వగ్గు చంద్రశేఖర్ రావు అన్నారు. శని వారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మల్కాజిగిరి చింతలబస్తీ, వినాయక్ నగర్ గుట్ట పైన ఉన్న ఆయన విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జీడి నవీన్ గౌడ్, జై భీమ్ నాయకులు నర్సింగ రావు, నీలం సతీష్, ఉపేందర్, బిఆర్ఎస్ సీని యర్ నాయకులు మోనార్ భాగ్యానంద్ రా వు, వంశీ, నవాబ్, బీసీ నాయకులు అప్పాల శ్రీనివాస్, జై భీమ్ నాయకులు బాలనర్సయ్య, సాయిరెడ్డి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రామకృష్ణ వీధి సంక్షేమ సంఘం అధ్యక్షులు జె పురేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

## శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ గాంధీ ఇతర నాయకులు



కూకట్ పల్లి మేజర్ న్యూస్, శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్లోని రామకృాఎష్ణ వీధి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పిఏసి చైర్మన్ అరికెపూడి గాంధీ హాజరై శాలువాతో సన్మానం చేసి కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ చంద్రకాంత్, సంజీవరెడ్డి కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు, గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు, గొట్టిముక్కల పాండురంగారావు, గొట్టుముక్కల దేశాలు, ఆర్. కార్తీక్ రావు, కురుమూర్తి స్వామి, మాజీ చైర్మన్ జనంపల్లి శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు రామచంద్ర రావు, జి నర్సింగరావు, డాక్టర్ వంశీ, తాండవ కృాఎష్ణ, శ్రీనివాస్ రెడ్డి, భగవాన్, శ్రీధర్, సూర్యనారాయణ, సుధాకర్, జి ప్రసాద్, వెంకట్ రాజ్, పురుషోత్తం, కిషోర్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వరరావు, మూర్తి గ్రానైట్ సూర్యనారాయణ, కిషోర్, కమిటీ సభ్యులు కాలనీవాసులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పురెందర్ రెడ్డి మాట్లాడుతూ తనకు శుభాకాంక్షలు తెలిపిన మహిళ సోదరీమణులకు, మిత్రులకు, పత్రిక సోదరులకు పేరుపేరునా అభినందనలు తెలియజేస్తున్నాననీ అన్నారు.



భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా మూసాపేట్ గుడ్ సెడ్డు రోడ్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షులు డాక్టర్ పి. నాగిరెడ్డి హాజరై ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగదీశ్, రమేష్, సంతోష్ కుమార్, శివరాజ్ యాదవ్, శివ శంకర్ లు పాల్గొన్నారు.